క్లుప్తంగా

హరితహారం మొక్కల పంపిణీ



మొక్కలు పంపిణీ చేస్తున్న చైర్‌పర్సన్ స్వప్న

అబ్దుల్లాపూర్‌మెట్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారంలో భాగంగా శుక్రవారం పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ 5వ వార్డులో గల సదాశివ ఎన్‌క్లేవ్‌లో చైర్‌పర్సన్ స్వప్న, కమిషనర్ రవీందర్‌రెడ్డి మొక్కలను పంపిణీ చేశారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడంతో పాటు సంరక్షణ బాధ్యతను తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ అనురాధ, డీఈఈ అశోక్‌కుమార్, మేనేజర్ కిరణ్‌కుమార్, ఆర్‌ఐ హరికుమార్, సిబ్బంది, కాలనీవాసులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం



రోడ్డు పనులను ప్రారంభిస్తున్న కౌన్సిలర్ సోని

ఆమనగల్లు: ఆమనగల్లు పట్టణం విద్యాసాగర్ కాలనీలో శుక్రవారం సీసీ రోడ్డు పనులను కౌన్సిలర్ సోని ప్రారంభించారు. రూ.86 లక్షలతో రోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్నామని కౌన్సిలర్ తెలిపారు. కార్యక్రమంలో విద్యాసాగర్ కాలనీ ఉపాధ్యక్షుడు పాషా, కాలనీవాసులు శేఖర్, సుదర్శన్‌రెడ్డి, పర్వతాలు, రాములు, బుచ్చిరెడ్డి, అంకయ్య, గిరి, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

పేదలకు సరుకుల పంపిణీ



సరుకులు పంపిణీ చేస్తున్న కౌన్సిలర్ విద్యావిజయేందర్‌రెడ్డి

అబ్దుల్లాపూర్‌మెట్: పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ 4వవార్డు శాంతినగర్ కాలనీలో కుష్టువ్యాధి సోకిన 100 కుటుంబాలకు షేర్‌దవిజన్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. వార్డు కౌన్సిలర్ వడ్డేపల్లి విద్యావిజయేందర్‌రెడ్డి, కమిషనర్ రవీందర్‌రెడ్డి చేతుల మీదుగా సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో షేర్‌దవిజన్ సంస్థ ప్రెసిడెంట్ నారాయణ, ట్రెజరర్ పాల్ సద్గుణరావు, సుధీర్ బాబు పాల్గొన్నారు.

మహిళల హక్కులను కేంద్రం కాలరాస్తోంది

కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్కైలాబ్‌బాబు



సమావేశంలో మాట్లాడుతున్న స్కైలాబ్‌బాబు

ఇబ్రహీంపట్నం: దేశ ప్రజలకు రాజ్యాంగం కల్పించిన హక్కులను రక్షించుకోవాలని కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్కైలాబ్‌బాబు అన్నారు. '76 ఏళ్ల స్వాతంత్య్రంలో ఎదురవుతున్న సవాళ్లు' అనే అంశంపై శుక్రవారం ఇబ్రహీంపట్నంలోని ఆశ్రిత మహిళ డిగ్రీ కళాశాలలో సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్కైలాబ్‌బాబు మాట్లాడుతూ.. దేశంలోని మణిపూర్, యూపీతోపాటు పలు రాష్ట్రాల్లో మహిళలపై జరుగుతున్న అకృత్యాలు ప్రపంచంలో భారత పరువును బజారు కీడ్చుతున్నట్లు ఆందోళన వ్యక్తం చేశారు. మహిళల హక్కులను కేంద్రంలోని బీజేపీ సర్కార్ కాలరాస్తోందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు సామెల్, నాయకులు ఆనంద్, వీరేష్, యాదగిరి, ఎల్లేశ్, కళాశాల ప్రిన్సిపాల్ రవికుమార్ పాల్గొన్నారు. అనంతరం నేతాజీ సుభాష్ చంద్రబోసు వర్ధంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి నివాళి అర్పించారు.

రెగ్యులరైజ్ చేయాలి

హయత్‌నగర్: గత 16 ఏళ్లుగా వైద్య సేవలందిస్తున్న 2వ ఏఎన్ఎంల ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేయాలని ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా సబ్ కమిటీ సభ్యులు సామిడి శేఖర్‌రెడ్డి అన్నారు. 2వ ఏఎన్ఎంలను రెగ్యులరైజ్ చేయాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ వద్ద చేపట్టిన ఆందోళనకు మద్దతుగా హయత్‌నగర్ అంబేడ్కర్ విగ్రహం వద్ద ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా శేఖర్‌రెడ్డి మాట్లాడుతూ... కరోనా కాలంలో తమ కుటుంబాలను వదిలేసి ప్రజలకు సేవలందించిన 2వ ఏఎన్ఎంలకు ప్రభుత్వం తగిన న్యాయం చేయాలన్నారు. ఇన్నేళ్లుగా పనిచేస్తున్న వారి సర్వీసులను పరిగణలోకి తీసుకోకుండా కొత్త నియామకాల కోసం నోటిఫికేషన్ వేయడం తగదని వెంటనే నోటిఫికేషన్‌ను ఉపసంహరించుకోవాలన్నారు. హయత్‌నగర్ మండల ఏఐటీయూసీ కార్యదర్శి రమావత్ సక్రూ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా ఏఐవైఎఫ్ పోలోజు లక్ష్మణాచారి, మండల మహిళా సమాఖ్య నాయకులు సరిత, సుభద్ర, నాయకులు శ్రీను, కృష్ణ పాల్గొన్నారు.

యువతకు ఆదర్శం.. సర్వాయి పాపన్న

బహుజన విప్లవవీరుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి వేడుకలను శుక్రవారం కల్వకుర్తి, ఇబ్రహీంపట్నం నియోజకవర్గాల్లో ఘనంగా నిర్వహించారు. పార్టీలకతీతంగా నాయకులు, ప్రజా సంఘాలు, గౌడ సంఘం నేతలు పాపన్నగౌడ్ విగ్రహాలు, చిత్రపటాలకు నివాళులర్పించారు. గోల్కొండ కోటకు మెదటి బహుజనరాజు సర్వాయి పాపన్న అని, పేద ప్రజలకు ఆయన చేసిన సేవలు ఎనలేనివని కొనియాడారు. యువత సర్వాయి పాపన్నగౌడ్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. - సాక్షి, నెట్‌వర్క్



హయత్‌నగర్: సర్వాయి పాపన్న విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే మంచిరెడ్డి



ఇబ్రహీంపట్నం రూరల్: మాజీ సర్పంచ్ శేఖర్‌గౌడ్ ఆధ్వర్యంలో..



మంచాల: ఆరుట్లలో గౌడ సంఘం ఆధ్వర్యంలో..



కడ్తాల్: జయంతి వేడుకలో నాయకులు



ఇబ్రహీంపట్నం: మాజీ ఎంపీ బూర ఆధ్వర్యంలో..



తలకొండపల్లి: చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఎంపీపీ నిర్మల, నాయకులు



ఇబ్రహీంపట్నం: నివాళి అర్పిస్తున్న బీఎస్పీ నేతలు

నియోజకవర్గంపై సర్కార్ నిర్లక్ష్యం

కాంగ్రెస్ కిసాన్‌సెల్ జాతీయ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న కోదండరెడ్డి

ఇబ్రహీంపట్నం: నగరానికి అతి సమీపంలో ఉన్న ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అధికార బీఆర్ఎస్ పార్టీ నిర్లక్ష్యానికి, వివక్షతకు గురౌవుతోందని కాంగ్రెస్ కిసాన్ సెల్ జాతీయ ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ముదిరెడ్డి కోదండరెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎంపీపీ పాశం లక్ష్మీపతిగౌడ్, టీపీసీసీ కార్యదర్శి దండెం రాంరెడ్డి, టీపీసీసీ సభ్యులు, మాజీ ఎంపీపీ మర్రి నిరంజన్‌రెడ్డిలతో కలిసి శుక్రవారం ఆయన మాట్లాడారు. ఫార్మాసిటీ, మైనింగ్ జోన్(క్రషర్ మిషన్లు) ఏర్పాటు చేసి ఈ ప్రాంత ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని విమర్శించారు. యాచారంలో తన చిన్నతనంలో నిర్మించిన భవనంలోనే ఇప్పటికీ ప్రభుత్వ ఆస్పత్రి కొనసాగుతోందని అన్నారు. మంత్రి హరీశ్‌రావు నియోజకవర్గ పర్యటన ఆద్యాంతం హడావుడిగా కొనసాగిందే తప్ప ప్రజలకు ఉపయోగం లేదన్నారు. కౌన్సిలర్ మంగమ్మ, ఆమె భర్త శివకుమార్‌పై పెట్టిన కేసులను బేషరుతుగా ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. స్థానిక ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి ఈ ప్రాంత అభివృద్ధికి చేసిందేమీ లేదన్నారు. కాంగ్రెస్ నాయకులు రాంరెడ్డి, ముత్యమయ్య, పండాల రమేష్‌గౌడ్, కమలాకర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రఘు, అలీ తదితరులు పాల్గొన్నారు.

పంటల పరిశీలన

కడ్తాల్: వరి పంట సాగుచేసే రైతులు వరిగట్లపై కలుపు మొక్కలు లేకుండా ఉంచుకోవాలని మండల వ్యవసాయ అధికారి శ్రీలత సూచించారు. మండల పరిధిలోని న్యామతాపూర్, కర్కల్‌పహాడ్ గ్రామల్లో శుక్రవారం ఆమె పంటలను పరిశీలించారు. ఆయా గ్రామాల్లో రైతులు సాగుచేసిన వరి, మొక్కజొన్న పత్తి పంటలను పరిశీలించారు. సస్యరక్షణ చర్యలు తీసుకోవాలని రైతులకు సూచించారు. ఏఈఓ స్వాతి, రైతులు ఉన్నారు.

మహాసభను విజయవంతం చేయండి

ఎమ్మార్పీఎస్ జిల్లా కోకన్వీనర్ కృష్ణమాదిగ



మహేశ్‌కు నియామకపత్రం అందజేస్తున్న నాయకులు

కడ్తాల్: ఈనెల 28న కల్వకుర్తిలో నిర్వహించనున్న మాదిగల విశ్వరూప మహాసభను జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా కోకన్వీనర్ కృష్ణమాదిగ పిలుపునిచ్చారు. శుక్రవారం మండల పరిధిలోని ముద్వీన్ గ్రామంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కోకన్వీనర్ పోతుగంటి కృష్ణమాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ ముద్వీన్ గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఈర్లపల్లి మహేశ్ మాదిగ, ఉపాధ్యక్షులుగా శ్రీశైలం మాదిగ, ప్రధాన కార్యదర్శిగా వెంకటయ్యమాదిగ, ప్రచార కార్యదర్శిగా మహేశ్‌మాదిగ, కోశాధికారిగా మహేశ్, కార్యదర్శిగా వెంకటేశ్ మాదిగ, సహాయ కార్యదర్శిగా సురేశ్‌మాదిగతో పాటు కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. పార్లమెంట్ సమావేశాల్లో వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ యాదయ్య, నాయకులు లక్ష్మన్న, శేఖర్ తదితరులు ఉన్నారు.

కుక్కల దాడిలో ఆవు మృతి

కడ్తాల్: కడ్తాల్ పంచాయతీ పరిధిలో రైతు వరికుప్పల బాల్‌రాజ్‌కు చెందిన వ్యవసాయ పొలం వద్ద శుక్రవారం వీధికుక్కల దాడిలో పాడిఆవు మృతి చెందింది. విషయం తెలుసుకున్న సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డి, ఉప సర్పంచ్ రామకృష్ణ బాధిత రైతును పరామర్శించారు. ప్రభుత్వ పరంగా రైతును ఆదుకుంటామని హామీ ఇచ్చారు.

కొనసాగుతున్న దీక్షలు

తలకొండపల్లి: గట్టుఇప్పలపల్లి గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించేంతవరకు దీక్షలు కొనసాగుతాయని జేఏసీ నాయకుడు రేణురెడ్డి అన్నారు. మండల పరిధిలోని గట్టుఇప్పలపల్లి గ్రామాన్ని మండలంగా ఏర్పాటు చేయాలని కోరుతూ జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరహార దీక్షలు శుక్రవారానికి 47వ రోజుకు చేరుకున్నాయి. మండల కేంద్రంగా గుర్తించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జంగమ్మ, నాయకులు.. మైసయ్య, దామోదర్, చెన్నయ్య, కృష్ణాజీ, ఆంజనేయులు, బాలయ్య, లక్ష్మణ్‌రావు, అయ్యన్న, రాములు తదితరులు పాల్గొన్నారు.

ఎడ్మ సేవలు చిరస్మరణీయం



ఆమనగల్లు: ఎడ్మ కిష్టారెడ్డి చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కడ్తాల్: మాజీ ఎమ్మెల్యే, దివంగత ఎడ్మ కిష్టారెడ్డి వర్ధంతి సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలో వివిధ పార్టీల నాయకులు, అభిమానులు ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. రెండు పర్యాయాలు కల్వకుర్తి ఎమ్మెల్యేగా ఆయన చేసిన సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయని కొనియాడారు. నివాళులర్పించిన వారిలో నాయకులు పీసీసీ సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్, జెడ్పీటీసీ దశరథ్‌నాయక్, సింగిల్‌విండో చైర్మన్ గంప వెంకటేశ్‌గుప్త, డీసీసీ అధికార ప్రతినిధి శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డి, ఉప సర్పంచ్ రామకృష్ణ, నాయకులు రాంరెడ్డి, బీక్యానాయక్ తదితరులు ఉన్నారు.

ఆమనగల్లు పట్టణంలో..

ఆమనగల్: ఆమనగల్లు పట్టణంలో శుక్రవారం కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే ఎడ్మ కిష్టారెడ్డి వర్ధంతిని బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక పట్టణంలోని జాతీయ రహదారిపై ఎడ్మ కిష్టారెడ్డి చిత్రపటానికి నివాళులు అర్పించారు. జెడ్పీటీసీ సభ్యురాలు అనురాధ, వైస్ ఎంపీపీ అనంతరెడ్డి, ఎంపీటీసీల సంఘం అధ్యక్షుడు కుమార్, బీఆర్ఎస్ నాయకులు పత్యానాయక్, నిరంజన్‌గౌడ్, రాములు, వెంకటరెడ్డి పాల్గొన్నారు.

వెల్జాల్‌లో..

తలకొండపల్లి: మండల పరిధిలోని వెల్జాల్‌లో శుక్రవారం మాజీ ఎమ్మెల్యే, దివంగత ఎడ్మా కిష్టారెడ్డి వర్ధంతిని నిర్వహించారు. ఉప సర్పంచ్ అజీజ్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో కిష్టారెడ్డి చిత్రపటానికి నివాళులు అర్పించారు. విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. మాజీ ఎంపీటీసీ శ్రీనివాసమూర్తి, సింగిల్‌విండో వైస్ చైర్మన్ రవికుమార్, జర్నలిస్టు విష్ణువర్ధన్‌యాదవ్, వెంకటరెడ్డి, ఆరీఫ్,తదితరులు పాల్గొన్నారు.

భవిష్యత్‌లో మరిన్ని సేవాకార్యక్రమాలు

సర్వ్ దివ్యాంగుల సేవా సంస్థ డైరెక్టర్ అనిల్‌కుమార్



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న సిబ్బంది

కడ్తాల్: గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు, దివ్యాంగులకు.. సర్వ్ దివ్యాంగుల సేవా సంస్థ అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆ సంస్థ డైరెక్టర్ డి.అనిల్‌కుమార్ సూచించారు. శుక్రవారం మండల పరిధిలోని మక్తమాధారంలో సర్వ్ దివ్యాంగుల సేవా సంస్థ (సీబీఆర్ ప్రాజెక్ట్) ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని కామినేని ఆస్పత్రి సహకారంతో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. శిబిరాన్ని సర్పంచ్ సులోచన సాయిలుతో కలిసి సంస్థ డైరెక్టర్ అనిల్ కుమార్ ప్రారంభించారు. 120 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజు, సంస్థ అధ్యక్షురాలు మీనాక్షీ, సభ్యులు సార, శ్రీనివాస్, ప్రమీళ, సురేశ్, క్యాంపు ఇన్‌చార్జి శ్రీధర్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

సహకార సేవలు అభినందనీయం

ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి



తొర్రూర్‌లో సహకార సంఘం బ్రాంచ్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మంచిరెడ్డి

హయత్‌నగర్: సహకార సంఘం రైతులకు అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే మంచిరెడ్డి అన్నారు. శుక్రవారం తొర్రూర్‌లో తుర్కయాంజాల్ రైతుసేవా సహకార సంఘం 3వ బ్రాంచ్‌ను హెచ్‌డీసీసీబీ అధ్యక్షుడు బుయ్య మనోహర్‌రెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ... రైతులకు రెండోసారి రుణమాఫీ చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని అన్నారు. సహకార సంఘం ఆర్థికంగా మరింతగా అభివృద్ధి సాధించి మరింత మెరుగైన సేవలను అందించాలని ఆకాంక్షించారు. హెచ్‌డీసీసీబీ వైస్ చైర్మన్ సత్తయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, సంఘం వైస్ చైర్మన్ రాంరెడ్డి, డైరెక్టర్లు సంజీవరెడ్డి, స్వప్న, శ్రీనివాస్, యాదగిరి, లక్ష్మమ్మ, కృష్ణారెడ్డి, సత్యనారాయణరెడ్డి, రాంరెడ్డి, లక్ష్మారెడ్డి, భుజంగరెడ్డి, సుధాకర్, సంఘం కార్యదర్శి రాందాస్ పాల్గొన్నారు.

నిరుపేద విద్యార్థినికి చేయూత

తలకొండపల్లి: మండల పరిధిలోని వెల్జాల్‌కు చెందిన చర్ల సునీత, మధుసూదన్‌రెడ్డి దంపతుల కుమార్తె సిరి హైదరాబాద్‌లో బీటెక్ ప్రథమ సంవత్సరం చదువుతోంది. ఇటీవలే సిరి తండ్రి మధుసూదన్‌రెడ్డి మృతిచెందాడు. దీంతో ఆ కుటుంబం ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతోంది. ఈ విషయం తెలుసుకున్న ఎంపీటీసీ అంబాజీ.. ఉప్పల ట్రస్టు చైర్మన్, జెడ్పీటీసీ వెంకటేశ్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన వెంటనే రూ.25,000 చెక్కును సిరికి శుక్రవారం అందజేశారు. మాజీ ఎంపీటీసీ శ్రీనివాసమూర్తి, ఉప సర్పంచ్ అజీజ్, వెంకట్‌రెడ్డి, నర్సింహులు, అశోక్, రాజు పాల్గొన్నారు.

నందివనపర్తిలో..

యాచారం: నందివనపర్తి గ్రామానికి చెందిన పోలోజ్ కుమార్ ప్రమాదవశాత్తు తీవ్రంగా గాయపడ్డారు. బీఎస్ఆర్ ట్రస్టు చైర్మన్ బిలకంటి శేఖర్‌రెడ్డి శుక్రవారం కుమార్ ఇంటికి వెళ్లి రూ.5వేల ఆర్థిక సహాయం అందజేశారు. గ్రామస్తులు శంకర్, మహేందర్, సుధాకార్, వెంకటరమణ, కొంగరి భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

తలకొండపల్లిలో..

తలకొండపల్లి: మండల పరిధిలోని చంద్రధనకు చెందిన రాములు (58) శుక్రవారం మృతిచెందాడు. ఉప సర్పంచ్ సుధాకర్, స్థానిక నాయకుడు రాజేందర్‌రెడ్డి మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. జెడ్పీటీసీ ఉప్పల వెంకటేశ్ అందజేసిన రూ.3000 బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. అదేవిధంగా చీపునుంతలకు చెందిన రమేష్, శాంతమ్మలు మృతిచెందారు. సర్పంచ్ రఘుపతి .. ఉప్పల వెంకటేశ్ అందజేసిన రూ. 6000 బాధిత కుటుంబాలకు అందజేశారు. మెదక్‌పల్లిలో నరేష్ మృతి చెందగా ఉపసర్పంచ్ నరేష్.. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి జెడ్పీటీసీ ఉప్పల వెంకటేశ్ అందజేసిన రూ.3000 అందజేశారు.

శ్మశానవాటికను ఆక్రమిస్తే సహించేది లేదు

పనులను అడ్డుకున్న ఆదిబట్ల దళిత నేతలు

ఇబ్రహీంపట్నం రూరల్: దళితుల శ్మశానవాటికను ఆక్రమిస్తే సహించేది లేదని ఆదిబట్ల పట్టణ దళిత నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈమేరకు ఆదిబట్లలోని సర్వే నంబరు 656లో ఉన్న దళిత శ్మశానవాటిక వద్ద శుక్రవారం దళిత నేతలు ఆక్రమణ పనులను అడ్డుకున్నారు. డోజర్‌తో పనులు చేస్తుండగా నిలిపివేశారు. వారు మాట్లాడుతూ.. ఆదిబట్లలోని సర్వే నంబ 656లో 110 ఎకరాల్లో దళితులు భూములు ఉంటే అప్పట్లో టీఎస్ఐఐసీ ఏరోస్పేస్ సెజ్ కోసం సేకరించారన్నారు. అప్పట్లో ఎకరాకు నష్టపరిహారం రూ.5.25లక్షలు చెల్లించి, ప్లాట్లు ఇస్తామని నేటికి ఇవ్వలేదన్నారు. శ్మశానవాటిక కోసం ఎకరాల స్థలం కేటాయించారని తెలిపారు. అందులో 100 మంది కుటుంబాలు ఇక్కడే దహన సంస్కారాలు చేస్తుంటే కొంతమంది మళ్లీ సమాధులను కూల్చి గోడ కట్టడానికి చూస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం స్పందించి పనులు నిలిపివేసి దళితులకు న్యాయం చేయాలని కోరారు. వారికి బీఆర్ఎస్‌నేత జంగయ్య మద్దతు పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాజు, నర్సింహ, వెంకటయ్య, శంకరయ్య, సురేష్, విజయ్‌కుమార్, సురేష్, అశోక్, శ్రీరాములు, వెంకటయ్య, మహిపాల్ పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములపై శ్వేతపత్రం ఇవ్వండి

మాజీ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి డిమాండ్



సమావేశంలో మాట్లాడుతున్న మల్‌రెడ్డి రంగారెడ్డి

తుర్కయంజాల్: మంత్రులు హరీష్ రావు, సబితారెడ్డి పాల్గొన్న అభివృద్ధి పనుల శిలాఫలకంలో పేరులేదని ప్రశ్నించిన కౌన్సిలర్ కొత్తకుర్మ మంగమ్మ, ఆమె భర్తపై పోలీసులు నాన్‌బెయిలబుల్ కేసులు నమోదు చేయడం దారుణమని మాజీ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. శుక్రవారం తుర్కయంజాల్‌లో ఆయన మాట్లాడుతూ.. శిలాఫలకంలో పేరు విషయంపై ఆర్అండ్‌బీ, మున్సిపల్ అధికారులను ప్రశ్నిస్తే మాకు తెలియదు అనే సమాధానం చెబుతున్నారని, మున్సిపల్ చైర్‌పర్సన్, కౌన్సిలర్లు లేకుండా ప్రారంభోత్సవాలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని భూములు అమ్మడం ద్వారా ప్రభుత్వానికి వచ్చిన ఆదాయంపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ తుర్కయంజాల్, ఆదిబట్ల మున్సిపల్ చైర్‌పర్సన్లు మల్‌రెడ్డి అనురాధ, కొత్త ఆర్తిక, అబ్దుల్లాపూర్‌మెట్, ఇబ్రహీంపట్నం జెడ్పీటీసీలు దాసుగౌడ్, మహిపాల్, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ హరిత, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధుసూధన్ రెడ్డి, కౌన్సిలర్లు ఐలయ్య, ఉదయశ్రీ, నాయకులు భీంరెడ్డి, అమృతాసాగర్, దర్శన్ తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగ భృతి ఇవ్వాలి: బీజేవైఎం

తలకొండపల్లి: రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు నిరుద్యోగభృతి వెంటనే చెల్లించాలని బీజేవైఎం రాష్ట్ర అధనపు కార్యదర్శి నీలకంఠం పాండు డిమాండ్ చేశారు. బీజేవైఎం మండల అధ్యక్షుడు శ్రీకాంత్ ఆధ్వర్యంలో నాయకులు మండల ఇన్‌చార్జి తహసీల్దార్‌కు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఉద్యోగాలు రాక, నిరుద్యోగభృతి లేక యువత తీవ్ర నిరాశలో కొట్టుమిట్టాడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం తాలూకా కన్వీనర్, ఉప సర్పంచ్ అనిల్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శేఖర్, బాలకృష్ణ, నాగరాజు, భరత్ తదితరులు పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేత..

కడ్తాల్: రాష్ట్రంలోని నిరుద్యోగులకు వెంటనే నిరుద్యోగభృతి అందజేయాలని బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు భగీరథ్ డిమాండ్ చేశారు. బీజేవైఎం రాష్ట్రశాఖ ఇచ్చిన పిలుపు మేరకు శుక్రవారం మండల తహసీల్దార్ కార్యాలయంలో డీటీ వినోద్‌కుమార్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. నిరుద్యోగులను సర్కార్ మోసం చేస్తోందన్నారు. నాయకులు రవీందర్‌రెడ్డి, లక్ష్మన్‌నాయక్, వెంకటేశ్, శ్రీశైలంగౌడ్, విజయ్, ప్రేమ్‌కుమార్, మధుసూధన్, పవన్‌కల్యాన్, భరత్, శివకుమార్, రాజేశ్ తదితరులు ఉన్నారు.

వసతి గృహాలకు నిధులివ్వండి

ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శంకర్



సమస్యలు తెలుసుకుంటున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

యాచారం: పేద విద్యార్థులు చదువుకునే సంక్షేమ వసతి గృహల్లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎస్ఐఫ్ఐ జిల్లా కార్యదర్శి శంకర్ అన్నారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, సంక్షేమ వసతి గృహాల్లో నెలకొన్న సమస్యల పట్ల అధ్యయన యాత్రలో భాగంగా శుక్రవారం యాచారం మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించారు. కళాశాలలో నెలకొన్న సమస్యలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం తక్షణమే కళాశాలలు, వసతి గృహాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు ఉధృత్తం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు విప్లవ్‌కుమార్, జిల్లా నాయకులు శ్రీకాంత్, జంగయ్య, వంశీ, లక్ష్మణ్, సంపత్‌కుమార్, వినయ్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

మైసమ్మ ఆలయానికి విరాళం



విరాళం అందజేస్తున్న వైస్ ఎంపీపీ ఆనంద్

కడ్తాల్: మండల పరిధిలోని మక్తమాధారం గ్రామంలో నిర్మిస్తున్న మైసమ్మ ఆలయ నిర్మాణానికి వైస్ ఎంపీపీ ఆనంద్ రూ.50 వేలు విరాళం ప్రకటించారు. ఈ మేరకు శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులకు నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ దశరథ్‌నాయక్, మక్తమాధారం సర్పంచ్ సులోచన సాయిలు, సింగిల్‌విండో చైర్మన్ వెంకటేశ్‌గుప్త, ఉపసర్పంచ్ రామకృష్ణ, రైతుబంధు మండల అధ్యక్షుడు వీరయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లాయక్‌అలీ, రైతుబంధు జిల్లా సభ్యుడు శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఉన్నారు.